## పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి: జేపీసీ

మాచర్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ ఏపీ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ



నెల 16 నుంచి చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం సంఘం నాయకులు పట్టణంలో విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు జింకల చెన్నయ్య, పి.రాజసాగర్‌రెడ్డి, ఎస్.బ్రహ్మేశ్వరరావు, బి.రామకృష్ణ, ఇ.వెంకటేశ్వర్లు, బి.కొండలరావులు మాట్లాడుతూ జీఓ నెంబర్ 36ను వెంటనే అమలు చేసి 2019 నుంచి 2024 వరకూ పెండింగ్‌లో ఉన్న వేతనాలతోపాటు, మధ్యంతర భృతి ఇవ్వాలని, ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీ చట్టప్రకారం చెల్లించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల్లా రిటైర్మెంట్ 62 సంవత్సరాల నిబంధనను సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలన్నారు. 2019 తర్వాత చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ పీహెచ్‌సీ పరిధిలో ఆల్‌బెండాజోల్ మాత్రల పంపిణీ

మాచర్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: మాచర్ల మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ట్రైబల్) పరిధిలోని 13 గ్రామాల పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగల నివారణ కార్యక్రమంలో భాగంగా 1 నుంచి 19



సంవత్సరల వయసు గల విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ మాత్రలు వేశారు. పీహెచ్‌సీ పరిధిలో 2806 మంది బాలబాలికలకుగాను 2701 మందికి మాత్రలు వేశారు. మిగిలిన వారికి ఈ నెల 24న పంపిణీ చేయనున్నట్లు వైద్యాధికారి డా॥ బి.శ్రీరామ్ తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ పరిధిలో నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

కారంపూడి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: స్థానిక పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో 1 నుంచి 19 సంవత్సరాల విద్యార్థులకు నులిపురుగల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఆల్‌బెండాజోల్ మాత్రలను విద్యార్థులచే మింగించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా॥



రమ్య, డా॥ కె.లక్ష్మీమౌనిక, హెల్త్ సూపర్‌వైజర్లు పీఎల్ మస్తాన్‌వలి, ఎం.లాలునాయక్, కె.రాజు, ఆప్తల్ మిక్ ఆఫీసర్ జి.లక్ష్మీనారాయణ, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీ, సీహెచ్‌ఓలు, ఆశ కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. బ్రహ్మనాయుడు పాఠశాలలో తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్, సర్పంచ్ ఆర్.సరస్వతిబాలునాయక్, హెచ్ఎం కె.శేషారెడ్డి, తదితర ఉపాధ్యాయులతో కలిసి మాత్రలను పంపిణీ చేశారు. సుమారుగా 92 శాతం మంది పిల్లలకు మాత్రలు వేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. మిగిలిన వారికి ఈ రోజు మాత్రలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## మలుపు వద్ద పొంచి ఉన్న ప్రమాదం: ఓసారి పట్టించుకోండి సారూ!



కారంపూడి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడి ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ దాచేపల్లి రోడ్డు మలుపు వద్ద ప్రధాన రహదారిపై ప్రమాదం పొంచి ఉంది. ఇక్కడ నాలుగు పక్కల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ ప్రాంతంలో ఒకవైపు రోడ్డు ఎత్తుగా, మరో వైపు డౌన్‌గా ఉండటంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. దీంతో ఆ ప్రాంతవాసులు ఓ సారూ... ఓసారి ఇటుచూడు అంటూ ఆర్అండ్‌బీ అధికారులను వేడుకుంటున్నారు. దాచేపల్లి వెళ్లడానికి ప్రధాన రహదారి కావడంతో లారీలు, బస్సులు, ద్విచక్రవాహనాల రాకపోకలు ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉంటాయి. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయకపోతే భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

పెదకూరపాడు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా ఆరోగ్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. మూడవ సచివాలయం పరిధిలో





సిహెచ్ఓ అనుపమ ఆధ్వర్యంలో ఏఎన్ఎం అనూష కుమారి, ఆశా కార్యకర్తలు కలిసి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. సంవత్సరం నుంచి మూడు సంవత్సరాల్లో చిన్నారులకు మాత్రను పొడిచేసి అందించాలని సిహెచ్ఓ అనుపమన్నారు. నాలుగు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పక అందించాలని ఆమె కోరారు. ఏఎన్ఎం అనూష కుమారి విద్యార్థులకు నులుపులు మాత్రలు అందించారు. 75 తాళ్లూరు పిహెచ్సి పరిధిలో విద్యార్థులకు పాఠశాలలకు వెళ్లి డాక్టర్ వలిగొండ రెడ్డి ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పరిశుద్ధ సుఫియా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అచ్చంపేటలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

అచ్చంపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:అచ్చంపేట మండలంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అన్ని ఉపకేంద్రాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ–ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలను మింగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ బాలుర గురుకులాన్ని పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మలేరియా అధికారి షేక్ నజీర్ సందర్శించి మాత్రల పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మధ్యాహ్న భోజనం ముందు, టాయిలెట్ వినియోగించిన తర్వాత తప్పనిసరిగా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు.



నులిపురుగుల నివారణ మాత్రల ప్రాధాన్యత, పిల్లల ఆరోగ్యంపై నులిపురుగుల ప్రభావం, పోషకాహార లోపం మరియు రక్తహీనత వంటి సమస్యలపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి వి. రాంబాబు నాయక్ మాట్లాడుతూ 1–5 ఏళ్ల వయస్సు గల పిల్లలు (అంగన్వాడీలు, స్కూల్‌కు వెళ్లని పిల్లలు) మరియు 6–19 ఏళ్ల వయస్సు గల విద్యార్థులు (పాఠశాలలు, జూనియర్ కళాశాలలు) అందరికీ మాత్రలు అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండల పరిధిలో 1 నుండి 19 సంవత్సరాల లోపు మొత్తం 12,337 మంది పిల్లలు ఉండగా, ఈరోజు 86 శాతం మందికి మాత్రలు పంపిణీ చేసినట్లు చెప్పారు. మిగతా వారికి ఫిబ్రవరి 24న నిర్వహించే మాపింగ్ కార్యక్రమంలో మాత్రలు మింగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ బాలుర గురుకులం ప్రిన్సిపాల్ కె. వెంకటేశ్వర్లు, జూనియర్ లెక్చరర్ అరుణ్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి పి. వెంకట్రావు, ఎంఎల్‌హెచ్‌పి జి. కీర్తన, గురుకుల నర్స్ సిహెచ్ శ్యామ్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.మండలంలోని అన్ని ఎంఎల్‌హెచ్‌పీలు/సీహెచ్‌వోలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు మరియు ఉపాధ్యాయులు సమన్వయంతో అర్హులైన ప్రతి బాలబాలికకు మాత్రలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు.

# పల్నాడు జిల్లా వార్త



## నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ: కలెక్టర్ కృతికా శుక్లా

వినుకొండ,ఫిబ్రవరి17,ప్రభాతవార్త: నులిపురుగులు వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతారని నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. పట్టణంలోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన డీవార్మింగ్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పాల్గొన్నారు. 1 నుంచి 19 ఏళ్ల వారందరికీ ఆల్బెండజోల్



మాత్రలు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు ఎక్కువగా మట్టిలో ఆడుకోవడం చేతులు పరిశుభ్రం చేసుకోకపోవ డంతో ఈ పురుగులు శరీరంలోకి ప్రవేశిస్తా యన్నారు. 50 శాతానికి పైగా చిన్నారులు ఏదొక రకం నులిపురుగుల బారిన పడి రక్తహీనత కు, అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలందరూ ఆల్బెండజోల్ మాత్రలను తీసుకోవాలని చెప్పారు. 1 నుంచి 5 ఏళ్లలోపు ఉన్న వారికి సగం మాత్ర గ్లాసు నీటిలో కరిగించి తాగించాలని,6 నుంచి 19 ఏళ్లలోపు వారు ఒక్క మాత్రను వేసుకోవచ్చు అన్నారు. మధ్యాహ్నం భోజనమైన అరగంట తర్వాత ఈ మాత్రలు వేసుకోవాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.బి.రవి,రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత తదితరులు పాల్గొన్నారు.

## 'కూటమి' ప్రభుత్వ పనితీరును అద్దంపట్టేలా బడ్జెట్‌ను కేటాయించాం: ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ'

### -సమష్టి కృషితోనే కోటప్పకొండ తిరునాళ్లను విజయవంతం చేశాం

నరసరావుపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పనితీరును అద్దంపట్టేలా రాష్ట్ర బడ్జెట్ ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. బడ్జెట్ అంటే లెక్కల పట్టి, అంకెల గారడి కాదనీ రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజల మనోభావాలకు తీర్చిదిద్దేలా ఉందని అన్నారు. మంగళవారం నరసరావుపేట నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అరవింద బాబు, పార్టీ సీనియర్ నాయకులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయ గుప్తాలతో కలిసి మాట్లాడారు. 202627 సంవత్సరానికి అసెంబ్లీ సమావేశంలో 3 లక్షల 32 వేల కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ను ప్రతిపాదించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రైతుల పక్షపాతి కావటంతో వ్యవసాయానికి 13000



కోట్లను, విద్యకు దాదాపు 32 వేల కోట్లు, వైద్యానికి 19 వేల కోట్లను కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. వీటిలో అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు తదితర నిర్మాణాల కోసం 18000 వేలకోట్లను కేటాయించారన్నారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది 30 అధికంగా బడ్జెట్ ను పెంచడం జరిగిందన్నారు. పేదల ఇండ్ల కోసం రూ. 6350 కోట్లను, ఎస్సీల ఆర్థిక అభివృద్ధి కోసం 20000 కోట్లు, ఎస్టీలకు 9000 కోట్లు, ముస్లిం మైనార్టీలకు 4000 కోట్లు, రాష్ట్ర జనాభాలు సగభాగమైన బిసిలకు దాదాపు 81000 కోట్లు, ముఖ్యంగా మహిళలు, దివ్యాంగులను ఆదుకునేందుకు 4000 కోట్లను ప్రతిపాదించడం శుభ పరిణామం అన్నారు. 2019 24 లో రాష్ట్ర జిడిపి 6.5 ఉందని, ప్రస్తుత జిడిపి 11.73 కి పెరగడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ అభివృద్ధికి 1000 కోట్లు, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కోసం 2300 కోట్లు, పౌరసరఫరాల శాఖకు 8 వేల కోట్లు, అలాగే నదుల అనుసంధానానికి, నేషనల్ హైవే లైన్ల అనుసంధానానికి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు, గోదావరి పుష్కరాల నిర్వహణకు ఇలా అన్ని వ్యవస్థలను అభివృద్ధి చేసుకునేందుకు బడ్జెట్ ను కేటాయించడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ ను సాధించుకునే లక్ష్యంతో బడ్జెట్ ను రూపొందించారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. సమిష్టి కృషితో కొండ జాతర విజయవంతం .. సమిష్టి కృషితోనే మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్ల విజయవంతం అయిందని ఎమ్మెల్యే అరవింద బాబు అన్నారు. తిరునాళ్ల ఏర్పాట్లును జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహించడం, కార్యక్రమాలను పర్యవేక్షి ంచి మూడు రోజుల పాటు జరిగిన తిరునాళ్ళలో ఇటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నిర్వహించడం జరిగిందన్నారు. విలేకరుల సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయ గుప్తా పాల్గొన్నారు.

## ఇస్సపాలెం ఆలయ నిర్మాణానికి రూ. 1,01,116 విరాళం అందజేత



నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: మండలంలోని ఇస్సప్పాలెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి ఇస్సపాలెం గ్రామస్తులు కంచరగుంట నారాయణ, సామ్రాజ్యం దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు విరాళం సమర్పించారు. వారి కుమారులు కోడళ్ళు కోటేశ్వరరావు, భూలక్ష్మి, శివ నాగేశ్వరరావు, పార్వతి దంపతులు మంగళవారం రూ. 1,01,116 నగదును ఆలయ ఈఓ నలబోతు మాధవిదేవికి అందచేశారు. విరాళం అందజేసిన దాతలకు ఈవో కృతజ్ఞతలు తెలిపారు. విరాళాలకు ఆదాయపన్ను మినహాయింపు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండ్లమూరి చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## 19న రచ్చబండ కార్యక్రమానికి విచ్చేయనున్న షర్మిల

వినుకొండ,ఫిబ్రవరి17,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలారెడ్డి ఈ నెల 19న శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామంలోని కళామందిర్ సెంటర్‌లో నిర్వహించనున్న రచ్చబండ కార్యక్రమానికి విచ్చేయనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్నెపూడి



అలెగ్జాండర్,సుధాకర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోయపాటి రామాంజనేయులు తెలియజేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ పథకం పేరును మార్చి 60:40 నిష్పత్తిలో

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన కలెక్టర్

నరసరావుపేట,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త ::జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వినుకొండలోని గురుకులం పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ ట్యాబ్లెట్ లను కలెక్టర్ కృతిక శుక్లా పంపిణీ చేశారు.నులిపురుగులు బాలలను శక్తిహీనులుగా మారుస్తాయి. అన్నివిధాలా ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తాయి. వాటి నివారణే ప్రధాన ధ్యేయంగా జిల్లాలోని వినుకొండ పట్టణంలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన డీవార్మింగ్ డే కార్యక్రమాన్ని కలెక్టర్ కృతిక శుక్లా ప్రారంభించారు. 119 ఏళ్ల వయసు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా మాట్లాడుతూ, చిన్నారులు ఎక్కువగా మట్టిలో ఆడుకోవడం, చేతులు పరిశుభ్రం చేసుకోకపోవడంతో నులిపురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయి. దీంతో ఆరోగ్యం క్షీణిస్తుంది. 50 శాతానికి పైగా చిన్నారులు ఏదొక రకం నులిపురుగుల బారిన పడి రక్తహీనతకు, అనారోగ్యానికి గురౌవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అందువల్ల జిల్లాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలికలు అందరూ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తర్వాత అల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని, 1 నుంచి 5 ఏళ్లలోపు ఉన్న వారికి సగం మాత్ర గ్లాసు నీటిలో కరిగించి తాగించాలి. 6 నుంచి 19 ఏళ్లలోపు వారు ఒక్క మాత్రను మింగాలి. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి మాట్లాడుతూ, నులిపురుగుల వలన పిల్లలలో రక్తహీనత, నీరసం, ఆయాసం, ఎదుగుదల లోపించడం, మల మూత్ర విసర్జన ప్రదేశాల్లో దురద, చర్మంపై ఎర్రని దద్దులు, దురదరావటం, బరువు తగ్గడం, పోషకాహార లోపం, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, మలంలో రక్తం పడడం, జ్వరం, తలనొప్పి ఉండడం, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు వీటి ద్వారా కలుగుతాయి. నులి పురుగులు శరీరంలోకి ప్రవేశించకుండా ఉండేందుకు భోజనానికి ముందు, ఆటలు ఆడిన తర్వాత, మల విసర్జన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలందరూ అల్బెండజోల్ మాత్రలను తీసుకొని 100 లక్ష్యాలను పూర్తిగా సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ రవి పాల్గొన్నారు.

## కోటయ్య తిరునాళ్ల సందర్భంగా ఆర్టీసీ ఆదాయం రూ.కోటిన్నర



నరసరావుపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త ::మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నరసరావుపేట నుండి కోటప్పకొండకు యాత్రికుల సౌకర్యార్థం నిర్వహించిన 460 బస్ సర్వసులకు కోటిన్నర రూపాయలు ఆదాయం గడించినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి టి అజిత్ కుమారి మంగళవారం తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి 28 లక్షల రూపాయల ఆదాయం అదనంగా లభించిందని తెలిపారు. అదేవిధంగా ఈ ఏడాది 4.47 లక్షల మంది యాత్రికులు ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణించారని, గత ఏడాది కంటే 47లో వేలమంది అదనంగా ప్రయాణించారని ఆమె వివరించారు. ఇందుకు సహకరించిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## దాతలకు ఘనసన్మానం

నరసరావుపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ గంగా పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి , గంగా మహాలక్ష్మి మ్మ అమ్మవార్ల తెప్పోత్సవ వేడుకకు సహకారంతో ఇటీవల స్థానిక వల్లప్ప చెరువులో వైభవంగా నిర్వహించారు. తెప్పోత్సవానికి సహకరించిన దాతలను మంగళవారం



తెప్పోత్సవం కమిటీ చైర్మన్ కపలవాయి విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, మెమొంటోలను అందజేశారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ 55 సంవత్సరముల క్రితం ఆగిపోయిన తెప్పోత్సవ వేడుకలను ఈ సంవత్సరం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరియు ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకకు మొత్తం రూ. 7,87,600 అవ్వగా, దాతల ద్వారా రూ. 2,70,000, మిగిలిన సుమారు 5 లక్షలను కమిటీ చైర్మన్ విజయకుమార్ ఇచ్చారు. ప్రసాదం ఖర్చులను కుర్ర పాండు రంగారావు, వారి స్నేహితులు రూ.1,02,000 ను అందించారని చెప్పారు. కార్యక్రమంలో తెప్పోత్సవ కమిటీ సభ్యులు, దాతలు పాల్గొన్నారు.

## 21 ఉద్యోగాలు సాధించిన 'తిరుమల' విద్యార్థులు

నరసరావుపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : జొన్నలగడ్డ గ్రామంలోని తిరుమల ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం నిర్వహించిన క్యాంపస్ నియామకంలో కళాశాల విద్యార్థులు ఉద్యోగాలను సాధించారు. మొత్తం 21 మంది విద్యార్థులు అధిక వేతనంతో ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి. నారాయణ తెలిపారు. చెన్నైకు చెందిన ప్రముఖ సుమీ మదర్సన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ



హెచ్.ఆర్ ప్రతినిధులు సతీష్ కుమార్, నంద కుమార్ లు కళాశాలలోని ఈసిఈ, ఈఈఈ విభాగాల విద్యార్థులకు మొదట గ్రూప్ డిస్కషన్, వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించారు.మొత్తం 21 మంది విద్యార్థులను ఎంపిక చేశారన్నారు. వారిలో ఈసిఈ నుండి 18, ఈఈఈ నుండి 3 విద్యార్థులు ఉన్నారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ.3 లక్షల ప్యాకేజ్ అందించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బొల్ల బ్రహ్మనాయుడు, సెక్రటరీ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, ప్రిన్సిపాల్ వై.వి. నారాయణ, ట్రైనింగ్ ప్లేస్మెంట్ అధికారి ఎం. సాంబశివరావు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## కారుచోలలో 'పొలం పిలుస్తోంది'

యడ్లపాడు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : మండల పరిధిలోని కారుచోల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట సహాయ వ్యవసాయ



సంచాలకులు టివి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు తగు సూచనలు సలహాలు చేశారు. పూత పిందె మీద ఉన్న శనగ పంటలో పది రోజుల వ్యవధిలో రెండు సార్లు చొప్పున పొటాషియం నైట్రేట్ (మల్టీకే) లేదా (13.0.45) ను లీటరుకు 5 గ్రాములు చొప్పున పిచికారి చేసినచో గింజ వూరి ఎక్కువ దిగుబడి వస్తాయని, అలాగే సెనగలో తుప్పు తెగులుతుంది అవకాశం ఉన్నది. దీనిని అరికట్టటానికి టిల్ట్ (ప్రోపికోనజోల్) ఎకరాకు 200ఎమ్ఎల్ చొప్పున పిచికారి చేసుకోవాలని, అలాగే మొక్కజొన్న మిరప వంటి మొక్కలలో తక్కువ సమయంలో ఎక్కువ పొలంలో పిచికారి చేయడానికి డ్రోన్‌ని వినియోగించుకోన వచ్చునన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ హరి ప్రసాద్ మాట్లాడుతూ రైతు సోదరులందరూ తప్పనిసరిగా 11 అంకెల విశిష్ట రైతు సంఖ్యను కలిగి ఉండాలని, ఇలా ఉన్నవారికి ప్రభుత్వ పథకాలేనా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, రాయితీపై వ్యవసాయ పనిముట్లు, మట్టి పరీక్షలు, ఇతర కేంద్ర పథకాలు వర్తిస్తాయి. కావున రైతు సోదరులందరూ మీ సమీప రైతు సేవ కేంద్రం ద్వారా రైతు విశిష్ట సంఖ్యని పొందవలెనన్నారు. రైతులు స్వయంగా కూడా విశిష్ట సంఖ్య కొరకు నమోదు చేసుకోవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు షేక్ సుప్రియ, రైతులు పాల్గొన్నారు.

## ప్రాథమిక అరోగ్య పరిధిలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

యడ్లపాడు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా యడ్లపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలు మరియు అంగన్వాడీ



కేంద్రాలలో ఉన్న 1నుండి19 సంవత్సరాల వయసు గల మొత్తం 8313 మంది పిల్లలకు గాను 7814 మందికి మధ్యాహ్న భోజనం అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందిచే ఆల్బెండజోల్ మాత్రలను నమిలి మింగించడం జరిగిందని మండల ప్రాథమిక వైద్యులు భరద్వాజ్ తెలిపారు. మండల పరిధిలో 94శాతం పూర్తి చేయుట జరిగినది. మిగిలిన పిల్లలకు 24022026 న ఎమ్‌వోపి, యూపి, దేగా పరిగణించి ఆల్బెండజోల్ మాత్రలను ఆరోజు మింగించుట జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఆయా పాఠశాలల సిబ్బంది మరియు అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది సహకారంతో విజయవంతంగా నిర్వహించబడినదన్నారు.

నిధుల విడుదల విధానాన్ని అమలు చేస్తూ రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపుతున్నదన్నారు. ఉపాధి హామీ కార్మికుల హక్కుల పరిరక్షణ,పెండింగ్ బకాయిల చెల్లింపులు,నిధుల పూర్తిస్థాయి విడుదల వంటి అంశాలపై చర్చించి ప్రజల అభిప్రాయాలను సేకరించడానికి ఈ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

# ఉపాధిహామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి

## బహిరంగ సభలో పాల్గొననున్న షర్మిలారెడ్డి

**తెనాలి టౌన్ ఫిబ్రవరి17(ప్రభాతవార్త):** "ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర"లో భాగంగా జిల్లాల పర్యటనకు విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఫిబ్రవరి20 శుక్రవారం తెనాలిలో నిర్వహించనున్న భారీబహిరంగసభను జయప్రదం చేయవలసిందిగా, తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పార్టీ



శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ,ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పేరుమార్చి,కూలీలు,రైతులకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకంలో పలు మార్పులు చేసి గ్రామీణ కూలీలకు కల్పించే ఆర్థికభరోసాని దెబ్బతీసే ప్రయత్నాలను విరమించుకోవాల్సిందిగా, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త జిల్లాల పర్యటనకు విచ్చేయుచున్న పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డికి,కాంగ్రెస్ పార్టీకి మనమంతా అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ఉపాధిహామీ పథకానికి కేంద్ర ప్రభుత్వ వాటా 60 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా 40 శాతం కేటాయించినట్లు, కానీ వీరిలో ఏ ఒక్కరు తమ వాటా నిధులు విడుదల చేయకపోయినా ఈ పథకం పూర్తిగా నిలిచిపోతుందని కావున ముందుగానే ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ నడుంకట్టిందని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు గుడ్డిగా మద్దతుఇచ్చే కూటమి ప్రభుత్వము గానీ ప్రతిపక్ష వైసిపి పార్టీ గాని తమ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డాక్టర్ సాంబశివుడు సూచించారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ భారీబహిరంగసభకు తెనాలి నియోజకవర్గం నుండే కాకుండా పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యన్నం సుదీర్ గుంటూరు టౌన్ అధ్యక్షులు ఖలీల్,తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేశ ధర్,గుంటూరు జిల్లా జనరల్ సెక్రటరీ యన్నంశెట్టి శివరామకృష్ణ ప్రసాద్,తెనాలి టౌన్ ఉపాధ్యక్షులు గుర్రపు ద్వారక శ్రీనివాస్,పెనుగొండ శివకుమార్,భీమా రమేష్,కే. కోటేశ్వరరావు,వై.శంకర్రావు,ఏ. కృష్ణ,ఎస్.సుబ్బారావు,ఎన్. మల్లికార్జునరావు,పిల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖులకు ఎక్సెంట్ అవార్డ్స్ ప్రధానం

**తెనాలి టౌన్ ఫిబ్రవరి17(ప్రభాతవార్త):** రోటరీక్లబ్ ఆఫ్ ఆంధ్రపారిస్ తెనాలి డిస్టిక్ గవర్నర్ అఫీషియల్ విజిట్ కార్యక్రమంకు మంగళవారం రోటరీ 3150 డిస్టిక్ గవర్నర్ డాక్టర్ సోమవరపు ఎంఎం వెంకట రామ్



ప్రసాద్ హాజరైనారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షులు రావి కృష్ణ మోహన్ (చిన్ని) అధ్యక్షత వాహించారు. ముఖ్యఅతిథిగా డిస్టిక్ గవర్నర్ ఎస్వీ రాంప్రసాద్, విశిష్ట అతిథిగా అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్,కార్యదర్శి దేవరపల్లి సాగర్ బాబు పాల్గొని రోటరీ క్లబ్ యొక్క సేవా కార్యక్రమాలని,విశిష్టతని తెలియజేశారు. రోటరీక్లబ్ లో సభ్యులుగా మాదల భాను ప్రసాద్,రాజా,ప్రవీణ్ కుమార్ లను నియమించారు.ఈ సందర్భంగా, సమాజంలో విశిష్టసేవలు అందించిన చిల్డ్రన్స్ డాక్టర్ ఆవుల చక్రవర్తి,గవర్నమెంట్ హాస్పిటల్లో పనిచేస్తున్న పల్లికొండ రవికుమార్, వీరమల్ల మనిషా లకు ఒకేషనల్ ఎక్సెంట్ అవార్డ్స్ ప్రధానం చేశారు.అనంతరం గవర్నర్ రాంప్రసాద్ మాట్లాడుతూ,రోటరీ 1905 స్థాపింపబడి నేడు14,500 క్లబ్బులతో లక్షలాది మెంబర్స్ తో ఎన్నో సేవా కార్యక్రమాలతో,రోజుకి మిలియన్ డాలర్స్ చొప్పున ఇవ్వడం జరుగుతుందని, ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలనకు రోటరీ సహకారం ఎంతో ఉందని తెలియజేశారు.అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ మాట్లాడుతూ,రోటరీక్లబ్ అంటేనే రవి అస్తమించని సామ్రాజ్యం అని,ప్రతి సెకన్ రోటరీ సేవాకార్యక్రమం జరుగుతూనే ఉంటుందని, అంతేకాకుండా రోటరీక్లబ్ క్యాన్సర్ నిర్మూలనపై కూడా దృష్టి సారించిందని తెలియజేశారు.అధ్యక్షుడు రావి కృష్ణమోహన్ మాట్లాడుతూ,రోటరీక్లబ్ సభ్యులు కాక ముందు నుండే సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నామని,ఇప్పుడు ఈక్లబ్ నుండి సేవాకార్యక్రమాలు చేయటం, కొత్త సభ్యులని చేర్చుకోవడం,క్లబ్బుని ముందంజలో ఉంచడానికి ప్రయత్నస్తామని తెలియజేశారు.కార్యదర్శి దేవరపల్లి సాగరబాబు కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు ధన్యవాదాలు తెలియజేచారు.ఈ కార్యక్రమంలో మెంబర్షిప్ చైర్ కోగంటి రోహిత్,డైరెక్టర్లు గోగినేని సునీల్,ఆవుల దశరథరామయ్య,మహేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపస్ సెలక్షన్స్‌కు ఎంపికైన ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 17(ప్రభాతవార్త):** క్యాంపస్ సెలక్షన్స్‌లో భాగంగా పట్టణానికి చెందిన అన్నాబత్తుని సత్యనారాయణ డిగ్రీ కళాశాల విద్యార్థులు, 50మంది ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ సదర్ ల్యాండ్ లో ఉద్యోగాలు సాధించారు.ఈ మేరకు స్థానిక ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కళాశాల కరస్పాండెంట్,మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొలసాని రాంచంద్ వివరాలను తెలియజేశారు. తమ కళాశాలలో



డిగ్రీ ఆఖరి సంవత్సరం చదువుతున్న 50 మంది విద్యార్థులను,వివిధ దేశాలలో ఐటి,ఐటిఈఎస్ సర్వీసెస్ అందిస్తున్న ప్రముఖ కంపెనీ సదర్ ల్యాండ్ ఎంపిక చేసుకుందని,పూర్తిగా వర్చువల్ విధానంలో జరిగిన ఈ ఎంపికలో,అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎంపికవ్వటం అభినందనీయమని వారు తెలిపారు .అదేవిధంగా వివిధ రంగాలకు చెందిన కంపెనీలతో సంబంధాలు నెలకొల్పుకుని నిరంతరం వారి అవసరాలకు తగ్గట్టుగా,కళాశాలలో నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందిస్తూ ముందుకు వెళుతున్నట్లు వారు తెలిపారు.ఆ క్రమంలోనే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా,వివిధ రంగాల కంపెనీలు కళాశాలలో చదువుతున్న విద్యార్థులను ఎంపిక చేసుకునే విధంగా ప్రణాళికలను తయారు చేసుకుని పనిచేస్తున్నామని, వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులందరికీ కూడా 2.7 లక్షల వార్షికవేతనం అందుతుందని తెలిపారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో వివేక విద్యాసంస్థల హవా

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 17(ప్రభాతవార్త):** గత జనవరిలో నిర్వహించిన జాతీయస్థాయి జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో, పట్టణంలోని వివేక విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ఐఐటి మరియు నీట్ లలో తమ హవా



కొనసాగించారు. మంగళవారం స్థానిక వివేక విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన అభినందన సభలో వివేక విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ మాట్లాడుతూ, జాతీయస్థాయిలో ఐఐటి మరియు నీట్ లలో ఇంజనీరింగ్ అడ్మిషన్ల కొరకు నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో తమ విద్యాసంస్థలకు చెందిన ఎన్. సంపత్ కుమార్ 97.5 సాధించి,నీటిలో అడ్మిషన్ పొందటమే కాకుండా జేఈఈ అడ్వాన్స్ పరీక్షలకు అర్హత సాధించాడని, ఇతనితో పాటు పి.సుహానా 91.3, జి. అవినాష్ 90.95 సాధించారని,ఇంకా ఆర్. సూర్య,ఎన్.యశస్విని,ఆశ్రఫ్, మహమ్మద్ ఆఫ్రిద్ ఖాన్, వెంకటేష్ నాయక్,టెన్నిసన్ కూడా అడ్వాన్స్ పరీక్షలకు అర్హత సాధించారని,ఆయన తెలిపారు.వివేక విద్యాసంస్థల ఐఐటీ డీన్ ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ,ఏప్రియల్ నెలలో జరిగే జేఈఈ మెయిన్స్ రెండవ దఫా పరీక్షలతో నిమిత్తం లేకుండా, ఇప్పటికే మంచి పర్సంటేజ్ తో అర్హత సాధించటం కోసం విద్యార్థుల పట్టుదల,కృషి, శ్రమ ఎంతో అభినందనీయమని,అలాగే 2025 లో కూడా జాతీయస్థాయిలో బెస్ట్ పర్సంటేజ్ సాధించిన ముగ్గురు విద్యార్థులు, ఐఐటీలతో అడ్మిషన్లు పొంది చదువుకుంటున్నారని,అదే పంథా కొనసాగిస్తూ ఇంకా ఎక్కువమంది ఈసారి ఐఐటీలలో సీట్లు సాధిస్తారని, దీనికిగాను ప్రత్యక్షంగా ఉత్తర ప్రదేశ్ నుంచి ధీరేంద్ర చౌదరి, రాజస్థాన్ నుంచి మహేష్ అగర్వాల్ లాంటి ఐఐటికి శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయులను తమ విద్యాసంస్థలకు రప్పించామని తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో వివేక విద్యాసంస్థల సీఈవో ఉదయ్ కిరణ్,కోఆర్డినేటర్ ఎన్.సునీల్ కుమార్ ఇతర ఉపాధ్యాయులు,మురళి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గృహాలు నిర్మించుకోండి మౌలిక వసతులు తల్పిస్తాం

## -తహశీల్దార్ సిద్ధార్ధ

కొల్లిపర,పిబ్రవరి 17 ప్రభాతవార్త: కాలనీలలో స్థలాలు పొందిన లబ్ధిదారులు గృహాలు నిర్మించుకుంటే ప్రభుత్వం మౌళిక వసతులు కల్పిస్తుందని తహశీల్దార్ గుమ్మడి సిద్దార్ధ



అన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంటులు.. హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్ధ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.గృహాలు నిర్మించుకున్న వెంటనే నగదు ను బ్యాంకుల్లో వారి ఖాతాలో జమ చేయనున్నట్లు చెప్పారు.గృహాలు నిర్మించుకునే విధంగా అధికారులు తమ వంతు కృషి చేయాలన్నారు.సమావేశంలో ఎంపీడీవో విజయలక్ష్మీ,హౌసింగ్ ఏఈ పద్మావతి,ఏపివో వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగు నివారణకు అల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలి

## - మండలవైద్యాధికారి నేహ



**కొల్లిపర,పిబ్రవరి 17 ప్రభాతవార్త:** పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగు నివారణకు అల్బెండజోల్ మాత్రలను వేసుకోవాని మండల వైద్యాధికారి నేహ అన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపర ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా వైద్యాధికారులు విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా నేహ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ బిడ్డల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు.అనంతరం వైద్యాధికారులు మండలంలోని ప్రాథమిక..జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో..అంగన్‌వాడీ కేంద్రాల్లో నులిపురుగు నివారణకు అల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు,ఆరోగ్య సిబ్బంది,ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# "ఏఐ" ని ద్వంధ ప్రయోజనాలకు వాడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త : ప్రజల గౌరవ మర్యాదలకు భంగం కలగకుండా ఏఐ మానవాళి ఉమ్మడి ప్రయోజనాల కోసం భద్రంగా విశ్వసనీయంగా ఉపయోగించాలని ఈ దిశగా చర్యలు తీసుకోవడంపై ఢిల్లీలో జరిగే ఏఐ అంతర్జాతీయ శిఖరాగ్ర సభ దృష్టిపెట్టాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం విజ్ఞప్తి చేసింది.సంస్థ కార్యాలయంలో "ఏఐ-ప్రజాహితం" అన్న అంశంపై చర్చజరిగింది.చర్చలో సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి, విశ్లేషకులు సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ ఏఐతో సమాచారానికి వాస్తవ కంటెంట్‌కు మధ్యతేడా తగ్గిపోవడం పలు సమస్యలకు కారణమవుతుందన్నారు. సమావేశంలో విశ్రాంత ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు, ఎల్.మురళీకృష్ణ,కృష్టారావు,తదితరులు ప్రసంగించారు.

# లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ : ఎస్ఐ ప్రసాద్

**కొల్లిపర,పిబ్రవరి 17 ప్రభాతవార్త:** వాహనాలు నడిపే వారికి తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని..లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వాహనాన్ని సీజ్ చేయటంతో పాటు తగిన జరిమానా విధించనున్నట్లు ఎస్ఐ ప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం మండల పరిధిలోని చివలూరు, తూములూరు,దావులూరు,కొల్లిపర గ్రామాల్లో ఎస్ఐ తన సిబ్బందితో కలసి వాహనాలు తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ మద్యం తాగి..సెల్‌పోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.18 సంవత్సరాలు కంటే తక్కువ వయస్సు కలిగిన మైనర్లు ద్విచక్రవాహనాలు,ఇతర రకాల వాహనాలు నడిపితే వాహనాల యజమానులతో పాటు..తల్లిదండ్రులపై కూడా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# రక్షణ రంగ పరిశోధనలకు అధిక ప్రాధాన్యం

## -క్వాంటమ్ నావిగేషన్ సిస్టం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టండి -ఎస్ఆర్ఎం అధ్యాపక బృందాన్ని అభినందించిన డీఆర్డీవో ఛైర్మన్

**మంగళగిరి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** ఎస్ఆర్ఎం విద్యా సంస్థల గ్రూప్ రీసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి నారాయణరావు పర్యవేక్షణలో ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ పరిశోధక అధ్యాపక బృందంతో ప్రత్యేకంగా సమావేశమైన డీఆర్డీవో ఛైర్మన్ డాక్టర్ ఎస్వీ కామత్ రీసెర్చ్ ప్రాజెక్టులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అధ్యాపక బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన పలు రీసెర్చ్ ప్రాజెక్టులపై ఛైర్మన్ సానుకూలంగా స్పందించి వర్సిటీ ప్రొఫెసర్లను అభినందించారు. సమగ్ర పరిశోధనలకు నిలయమైన యూనివర్సిటీగా ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీని తీర్చిదిద్దే లక్ష్యంతో ఉన్నామని ఆచార్య నారాయణరావు, వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్లు వివరించారు. ఆనంతరం యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ పి. సత్యనారాయణన్ అధ్యక్షతన జరిగిన అధ్యాపక బృంద సమావేశంలో పలువురు ప్రొఫెసర్లు తమ పరిశోధక ప్రాజెక్టుల గురించి డీఆర్డీవో ఛైర్మన్ కామత్ కు వివరించారు.జీపిఎస్ అవసరం లేకుండా జామింగ్ లేదా స్పూఫింగ్ కు గురికాని క్యాంటమ్ నావిగేషన్ సిస్టమ్ అభివృద్ధిపై డాక్టర్ జతీస్ కుమార్ దాస్ బృందం వివరించింది. అదేవిధంగా క్వాంటమ్ సెన్సార్ల అభివృద్ధి పైనా పరిశోధనల గురించి వివరించారు. స్పందించిన డాక్టర్ కామత్ క్యాంటమ్ నేవిగేషన్ సిస్టమ్ కు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ పెరిగిందనీ, రక్షణ రంగాలు కూడా దీని కోసం ఎదురు మాస్తున్నాయని పేర్కొంటూ ఈ దిశలో ఎస్ఆర్ ఎం వర్సిటీ క్యాంటమ్ నేవిగేషన్ సిస్టం పై పరిశోధనలు చేయడం అభినందనీయమన్నారు. పణుల కోసం హై ఎనర్జీ మెటీరియల్స్ అభివృద్ధిపై దృష్టి సారించి డీఆర్డీవోశాస్త్రవేత్తల సహకారం తీసుకోవాలని వర్సిటీ రీసెర్చ్ డీన్ ఆచార్య రంజిత్ కు సూచించారు. తీవ్ర ఉష్ణోగ్రత ఆనువర్తనాల కోసం సోడియం అయాన్ బ్యాటరీల అభివృద్ధిపై వివరించిన డాక్టర్ సుర్జీత్ సాహును కూడా ఛైర్మన్ అభినందించారు. ఎత్తు ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో మైనస్ 30 డిగ్రీల వాతావరణ పరిస్థితుల్లో కూడా పనిచేసి సోడియం అయాన్



బ్యాటరీలను అభివృద్ధి చేయాలని సూచించారు. సాలెడ్ ప్రొపెల్లెంట్స్ ఆరోగ్యాన్ని పర్యవేక్షించే స్మార్ట్ ఫైబర్ సెన్సార్లపై ప్రొఫెసర్ మంగళమ్ పల్లి కిరణ్ ప్రదర్శించిన రీసెర్చ్ ప్రాజెక్టు పైనా డీఆర్డీవో ఛైర్మన్ ఆసక్తి కనబరిచారు. రీసెర్చ్ ప్రాజెక్టులకు అవసరమైన సహకారం కోసం డీఆర్ డీవో ప్రయోగశాల డైరెక్టర్ ను సంప్రదించాలని డాక్టర్ కామత్ వర్సిటీ బృందానికి సూచించారు.

భారత్ రక్షణ రంగంలో అభివృద్ధి సాధించాలంటే పరిశోధక విద్యాసంస్థలు, పరిశ్రమలు, అంకుర సంస్థలు కలిసి పనిచేసే నూతన జాతీయ నమూనా అవసరమని డాక్టర్ కామత్ అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరిటీ, ఆన్మెన్డ్ ఏరియల్ వెహికల్స్, స్పేస్ సెట్యుయేషనల్ ఆవేర్నెస్, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాలపై డీఆర్ డీవో ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం. యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ మాట్లాడుతూ, తమ విశ్వవిద్యాలయాన్ని కృత్రిమ మేధ, గ్రీన్ హైడ్రోజన్ వంటి రంగాల్లో ప్రపంచ స్థాయి వర్సిటీగా అభివృద్ధి చేయనున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ సరిశోధక అధ్యాపకులు ఆచార్య వినోద్ కుమార్, డాక్టర్ పార్థసారథి, డాక్టర్ సుజిత్ కల్లూర్, డాక్టర్ మహష్ రవ్వ తదితరులు పాల్గొన్నారు.

# జననాయక్ భారతరత్న కర్పూరీ ఠాకూర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం : కేసన శంకరరావు

**మంగళగిరి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** ప్రముఖ సోషలిస్టు,పేదలు బడుగుల ఆశాజ్యోతి జన్ నాయక్"భారతరత్న"కర్పూరీ ఠాకూర్ జాతీయ రాజకీయాలలో మేరునగధీరుడంటూ,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర



అధ్యక్షులు కేసన శంకరరావు కొనియాడారు. మంగళవారం కర్పూరీ ఠాకూర్ వర్ధంతి సందర్భంగా స్థానిక మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో పలువురు బీసీ నాయకులతో కలిసి ఠాకూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ స్వాతంత్రోద్య మంలోనే గాక1952 నుండి గాంధీలోహియా జయప్రకాష్ నారాయణ్ ల భావజాలంతో ప్రభావితుడై, సోషలిస్టు ఉద్యమంలో కూడా చురుకుగా పాల్గొన్నారన్నారు. వీరు 2 సార్లు బీహార్ సీఎం గా పని చేసి,సొంత ఇల్లు కూడా లేని నిరాడంబర వ్యక్తిగాఅవినీతి రహిత నాయకునిగా ప్రసిద్ధి చెందారన్నారు. పేదల కోసం అట్టడుగు వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడుగా కర్పూరీ ఠాకూర్ చరిత్ర పుటల్లో నిలిచిపోయారన్నారు. సాధికారితఅణగారిన వర్గాల రాజ్యాధికారం"కోసం వారు కన్న కలల్ని సాకారం చేసేందుకు వారి ఆశయాలులక్ష్యాల సాధన కోసం బీసీ నాయకులుకార్యకర్తలతో పాటు, ప్రజలందరూ కృషి చేయాలని శంకరరావు పిలుపునిచ్చారు. ఇంకా ఈ వర్ధంతి కార్యక్రమంలో ఉద్యోగ విభాగ కార్యనిర్వహక అధ్యక్షులు, జననాయక్ కార్పొరేషన్ ఫౌండేషన్ రాష్ట్ర కో కన్వీనర్ గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, మంగళగిరి నియోజకవర్గ నాయకులు తెంపల్లి దుర్గారావు,రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, రాష్ట్ర నాయకులు మేకా వెంకటేశ్వరరావు, వాకా వెంకటేశ్వరరావు,రాజమండ్రి నగర అధ్యక్షులు బిల్డర్ చిన్న, రాజమండ్రి జిల్లా అధ్యక్షులు మత్స్యకారుల సత్యనారాయణ, మంగళగిరి పట్టణ అధ్యక్షులు జొన్నాదుల వెంకటకృష్ణ, ధనుంజయ్,దా నా గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొని భారతరత్న కర్పూరీ ఠాకూర్ కు ఘన నివాళులర్పించారు.

# కిట్స్‌లో బ్లాక్ చైన్ టెక్నాలజీ పై వర్క్ షాపు

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇంజనంపాడు గ్రామం వద్దనున్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సిఎస్ఈఏఐ ఎం ఎల్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏపీఎస్ఎస్డిసి



సౌజన్యంతో వారం రోజులపాటు బ్లాక్ చైన్ టెక్నాలజీపై వర్క్ షాప్ ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పి.బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఎస్డిసి, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ జి.నితీష్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా నితీష్ కుమార్ మాట్లాడుతూ..నేటి సాంకేతిక ప్రపంచంలో విప్లవాత్మకమైన బ్లాక్ చైన్ టెక్నాలజీ వేగంగా దూసుకొస్తుందన్నారు. ప్రస్తుతం అన్నిరంగాల్లో డిజిటైజేషన్ విస్తరిస్తున్న తరుణంలో ప్రతి లావాదేవీ పారదర్శకంగా, భద్రంగా నిర్వహించాల్సిన ఆవశ్యకత వస్తుందని తెలియజేశారు. మరోవైపు హ్యాకర్ల బెడద పెరిగిపోతున్న నేపథ్యంలో సైబర్ సెక్యూరిటీ తప్పనిసరిగా మారుతుందని, ఇదే ఇప్పుడు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు బ్లాక్ చైన్ టెక్నాలజీ వైపు దృష్టి పెట్టేలా చేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో లక్షల ఉద్యోగాలు ఈ రంగంలో అందుబాటులోకి వస్తాయని ఉద్ఘాటించారు. యూన్సీ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏ.పీ.ఎస్.ఎస్.డి.సి తరపున ఈ కార్యక్రమం వారం రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో బ్లాక్ చైన్ యొక్క ప్రాథమిక అంశాలు, డిస్ట్రిబ్యూటెడ్ సిస్టం, క్రిప్టో కరెన్సీ, స్మార్ట్ కాంట్రాక్ట్స్, డేటా భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఇలాంటి శిక్షణ తరగతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ..బ్లాక్ చైన్ టెక్నాలజీ అంటే ఒక కట్టుదిట్టమైన డిస్ట్రిబ్యూటెడ్ నెట్వర్క్, వికేంద్రీకృత టెక్నాలజీ అని, ప్రపంచవ్యాప్తంగా విభిన్న ప్రాంతాలలో విస్తరించిన సమర్థవంతమైన సర్వర్ల వ్యవస్థ అని తెలిపారు. బ్లాక్ చైన్ టెక్నాలజీ సిఎస్ఈ విద్యార్థులకు అనుకూలమని, ఈ టెక్నాలజీ స్టాఫ్ట్ వేర్ ఆధారిత ఒక ప్రొడక్ట్ అని వివరించారు. దీని రూపకల్పనకు అవసరమైన ప్రోగ్రామింగ్, డేటా స్ట్రక్చర్స్, జావా, ఆర్, పైథాన్, అలారిథమ్స్ వంటి లాంగ్వేజ్ లు సిఎస్సి విద్యార్థులకు సులువుగా వంటపడతాయని పేర్కొన్నారు. బ్లాక్ చైన్ యొక్క ప్రాథమిక సూత్రాలు, దాని యొక్క ఉపయోగాలు మరియు పరిశ్రమలలో దాని ప్రాముఖ్యతను విద్యార్థులు అందిపుచ్చుకుని అభివృద్ధితో ముందుకు సాగాలని సూచించారు. సెక్రటరీ కోయి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత డిజిటల్ యుగంలో బ్లాక్ చైన్ వంటి ఆధునిక సాంకేతికతను భవిష్యత్తును నిర్మించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని ఈ రంగంలో అవగాహన మరియు నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కిట్స్ కళాశాల ఎల్లప్పుడూ ఇటువంటి ప్రతిభావంతమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ డా.కె. హరిబాబు, ఏ.ఐ. ఎం.ఎల్ విభాగాధిపతి డాక్టర్ జి.మురళి, డాక్టర్ హరికృష్ణ, జి. కోటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# నులిపురుగులతోనే అనారోగ్య సమస్యలు

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** శరీరంలో నులిపురుగులు ఉండడం వల్ల రకరకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ముట్లూరు, వట్టిచెరుకూరు, కాట్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ మానస ప్రియదర్శిని, డా. వంశీ, డాక్టర్ శివాని, డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ దివ్యశ్రీ పేర్కొన్నారు. మండలంలోని ఆయా ప్రాథమిక కేంద్రాల పరిధిలోని గ్రామాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, ఉన్నత పాఠశాలు, అంగనవాడి కేంద్రాలు, జూనియర్ కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ అల్బెండజోల్ మాత్ర ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. చిన్నారులు కూడా శుభ్రతకు సంబంధించి మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని, భోజనానికి ముందు, తరువాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించారు. శరీరంలో నులిపురుగులు ఉండటం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, అందువల్ల జాగ్రత్తగా ఉండాలని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోళ్ళు మాత్రలు వేయాలని సూచించారు. కాట్రపాడు పీహెచ్సీ పరిధిలో 2274 మంది, వట్టిచెరుకూరు పీహెచ్సీలో 1810 మంది, ముట్లూరు పీహెచ్సీలో 1553 మంది, మొత్తం





మాత్రలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ..విద్యార్థి దశ నుండే ఆరోగ్య సూత్రాలను పాటించటం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన సాధ్యపడుతుం దన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి 119 సంవత్సరాల వయసున్న పిల్లలకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. నులిపురుగులు ఉండడం వల్ల రక్తహీనత, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వాంతులు, విరోచనాలతో పాటు చదువుపై శ్రద్ధలేకుండా పోయే లక్షణాలు ఉంటాయన్నారు. చిన్నారుల్లో రక్తహీనత, పోషకాల లోపాలకు కారణమైన నులి పురుగులను నివారించి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు 5637 మంది చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. మూడు పీహెచ్సీ పరిధిలో 5241 మంది చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు అందించినట్లు చెప్పారు. మిగిలిన 396 మంది చిన్నారులకు ఈనెల 24వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు సంబంధిత సిబ్బందితో అందిస్తామని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 92 శాతం మాత్రలు అందించడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ విజయ్ సుశీల, పి.హెచ్.ఎన్ లక్ష్మి కుమారి, హెచ్వి ఎంవిఆర్ ప్రియా, హెచ్.ఎస్ వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం లు కోటేశ్వరి, ఇందిరా, విజయరాణి,, కోటేశ్వరమ్మ, ఎం ఎల్ హెచ్ పి లు మోనిక, గోపాల్, వినీల, గాయత్రి, ఎంపిహెచ్ఈఓ జయకుమార్, ఆశా వర్కర్లు, తదితర్లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన

# 9వ వార్షికోత్సవ వేడుకలు

**పెదనందిపాడు, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త) :** పెదనందిపాడులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానము 9వ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం వేకువజాము నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. గణపతి పూజ 108 కలశాలతో పూజ అనంతరం అష్టోత్తర కలశాలతో గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీ వాసవి



కన్యకా పరమేశ్వరి అమ్మవారికి. పంచామృత అభిషేకాలు 108 కలశాల జలంతో అభిషేకం ఇత్యాది కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు జొన్నలగడ్డ ఉదయ్ కుమార్ శర్మ. పట్టస్వామి పట్టాభిరామారావు లు అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి కి కుంకుమ పూజ విశేష హారతులు కన్నుల పండుగ నిర్వహించారు. కొత్త శ్రీధర్ నాగలక్ష్మి దంపతులు అమ్మవారికి 1,50,000 విలువ కలిగిన వెండి పన్నీటి జల్లెడ అందజేశారు. ఈ కార్యక్రమాల్లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గోత్రికులు తన్నీరు ఉమా. పంకజ మహాలక్ష్మి దంపతులు. పాలకమండలి ఛైర్మన్ దాసరి శేషగిరిరావు కుసుమాంబ. అధ్యక్షులు అరవపల్లి కృష్ణ లక్ష్మీ నాగేంద్రం దంపతులు. పోత్తూరు హరి వెంకట కృష్ణ కుమార్. కొత్త శ్రీధర్. దాసరి సత్యనారాయణ. దాసరి వాసుదేవరావు. కూనిశెట్టి సాయి ప్రసాద్. సకల వీరేంద్ర గుప్తా. రాయపూడి అర్జున్ రావు. ధనలక్ష్మి .హరిప్రియ. స్రవంతి. సురేఖ. ఉదయలక్ష్మి. పరమేశ్వరి .శ్రీ లక్ష్మి. చంద్రిక. సుజాత. ప్రతిమ. మణిమాల. నాగమణి. రమనేశ్వరి. పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌గా ఎంపికైన ఉపాధ్యాయుడు వెంకటస్వామి

**నిజాంపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్తః** మండలంలోని ప్రఖుం జడ్‌పి ఉన్నత పాఠశాలలో బయలాజికల్ సైన్స్(సీనియర్ అసిస్టెంట్) ఉపాధ్యాయుడు ఎ వెంకటస్వామి డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ఇన్‌సర్వీస్ నుంచి డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారని ఎంఇఓ 2 శేషుగోపాలం తెలిపారు. మండల ఎంఇఓ 1 శోభాచంద్, మండలంలోని ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు వెంకటస్వామిని అభినందించారు.



# ప్రతి రైతు విధిగా 11అంకెల ఫార్మర్ ఐడి పొందాలి

### -మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని

**పొన్నూరు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా 11అంకెల ఫార్మర్ ఐడీని పొందాలని మండల వ్యవసాయాధికారి



పి.ప్రియదర్శిని కోరారు. చేబ్రోలు మండల పరిధిలోని నారాకోడూరు, వేజండ్ల గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పొందాలంటే తప్పనిసరిగా 11అంకెల ఫార్మర్ ఐడీ ఉండాల్సిందేనన్నారు. రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కు లింకు అయిన ఫోన్ నెంబర్ తీసుకొని రైతే సేవా కేంద్రానికి వెళ్ళి వ్యవసాయ సహాయకులతో మాట్లాడి ఐడీని పొందాలన్నారు. ఫార్మర్ ఐడీ పెండింగ్‌లో వున్నవారి జాబితా రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉందని, సంబంధిత కేంద్రానికి వెళ్ళి ఐడీని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన పిటిపర్రు విద్యార్థులు

**పొన్నూరు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు జిల్లా పరిషత్ క్రీడాకారులు కర్నూలులో రాష్ట్రస్థాయిలో జరిగిన



పవర్‌లిఫ్టింగ్ పోటీలలో పతకాలు సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టను పెంచారని ప్రధానోపాధ్యాయుడు బసవయ్య చెప్పారు. ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరిగిన ఈ పోటీల్లో 43కేటగిరీలలో తమ క్రీడాకారులు ప్రతిభను ప్రదర్శించారన్నారు. 43కేటగిరీలో షేక్ నఫీసా నాలుగు బంగారు పతకాలు సాధించి స్ట్రాంగ్ ఉమెన్ బిరుదు పొందారన్నారు. 57కేటగిరీలో ఎం.రితికా రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకం గెలిచారన్నారు. 63కేటగిరీలలో కె.లాస్య మూడు బంగారు పతకాలు, ఒక వెండి పతకం సాధించినట్లు చెప్పారు. 76కేటగిరీలలో డి.శ్రావణి ఒక వెండి పతకం సాధించారని చెప్పారు. ఈ విజయాలు సాధించేందుకు కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ సరళాదేవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఝాన్సీ, వరలక్ష్మి, సుధారాణి, వాసు తదితరులున్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థికి పీహెచ్‌డీ

**పొన్నూరు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్



విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఫిజిక్స్ విభాగానికి చెందిన సూరగాని సురేష్ అనే విద్యార్థికి తమ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో మంగళవారం పీహెచ్‌డీ పట్టా అందించిందని ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్టడీ ఆఫ్ స్ట్రక్చరల్, థర్మల్, ఆప్టికల్, మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ క్యారెక్టెరిస్టిక్స్ ఆఫ్ ఎల్ఐ2వో- జీఈవో2-ఎస్ఐవో2 గ్లాస్ సిరామిక్స్-ఫీజిబుల్ డైఎలక్ట్రిక్ మెటీరియల్స్ అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలిపారు. ఈ విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఫిజిక్స్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చేరెడ్డి తిరుపతయ్య గైడ్‌గా వ్యవహరించారని చెప్పారు. పరిశోధనలో అభివృద్ధి చేసిన గ్లాస్ సిరామిక్ పదార్థాలు ఆధునిక డైఎలక్ట్రిక్ మెటీరియల్స్‌గా, సాలిడ్ స్టేట్ ఎలక్ట్రోలైట్స్‌గా ఉపయోగపడే విశేష సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఈయన గుంటూరులోని విజ్ఞాన్స్ నిరుల ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ పొందిన సూరగాని సురేష్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ రిజిస్ట్రార్ పీఎంవీరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

### -ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి

**పొన్నూరు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టులో మంగళవారం పొన్నూరు కోర్టు పరిధిలోని వివిధ బ్యాంకుల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి జి.రుక్మిణి మాట్లాడుతూ మార్చి 14 తేదీన జాతీయ లోక్ అదాలత్



జరుగుతుందని, ఈ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు అధికారులు శ్రద్ధ చూపాలని కోరారు. లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులకు పరిష్కారం చూపే విధంగా అధికారులు చూడాలన్నారు. బ్యాంకు అధికారులు బాకీదారులతో మాట్లాడి, లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం సులభంగా చేసుకోవచ్చని వారిలో అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో వివిధ బ్యాంకు అధికారులతో పాటు బ్యాంకు న్యాయవాదులు డి.కోటేశ్వరరావు, పిల్లి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మారుకా మచ్చల పురుగు నివారణపై శ్రద్ధ పెట్టాలి

### -మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్

**పొన్నూరు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** ప్రస్తుతం అపరాల సాగులో మారుకా మచ్చల పురుగు కనిపిస్తుందని, దీని నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మండల వ్యవసాయ విస్తరణాధికారి



ఐ.శ్రీకాంత్ కోరారు. మండల పరిధిలోని కొండముది, వడ్డిముక్కల గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుతం అపరాలపైరుల్లో పూత పిందె దశలో ఉన్నట్లు చెప్పారు. మారుకా మచ్చల పురుగు నివారణకు నొవాల్యూరాన్(రిమాన్) ఎకరాకు 200మి.లీ. పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా పల్లాకు తెగులు ఆశించి ఎక్కువ నష్టం కలుగ చేస్తుందన్నారు. ఇది తెల్ల దోమ ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. దీని నివారణకు ఎసిఫేట్ 320గ్రాముల ఎకరాకు, ఎసిటామిప్రిడ్ ఎకరాకు 0.60గ్రాముల, ట్రైజోఫాస్ ఎకరాకు 300మి.లీ.మార్చి మార్చి పిచికారి చేయాలన్నారు. రైతులు ఈ నెల 20వ తేదీలోపు పంట నమోదు చేయించుకోవాలన్నారు. దానితోపాటు ఈకెవైసి కూడా చేయించుకోవాలన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ఎం.వంశీ, ప్రసాద్, ఎంపీఈవో సింహాద్రి సురేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పోటీలో నాలుగో స్థానం సాధించిన ప్రత్యూషకు అభినందన

**పెదనందిపాడు, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త) :** హార్ట్ ఫుల్ నెస్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ శ్రీ రామచంద్ర మిషన్ గుంటూరు వారు. ది కామన్ హెల్త్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో ఇంటర్నేషనల్ వైడ్స్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఆన్ లైన్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పెదనందిపాడు అశోక పాఠశాల నుండి 32 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 9వ తరగతి విద్యార్థిని నల్లూరి ప్రత్యూష జాతీయస్థాయిలో నాలుగో స్థానం సాధించింది.



ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆ విద్యార్థినికి పాఠశాల కరస్పాండెంట్ పోపూరి లక్ష్మీనారాయణ సర్టిఫికెట్స్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాగేశ్వరమ్మ. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పరిస్థితుల పై ఎస్పీ పరిశీల

5వపేజీ తరువాయి

వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని ఎస్పీకి అందిన సమాచారం మేరకు ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు క్షేత్ర స్థాయిలో ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించడం జరిగింది. కంకర గుంట అండర్ పాస్ గుజ్జనగుండ్ల సెంటర్ కోరిటపాడు రోడ్డు ఎన్.టి.ఆర్ క్రీడా మైదానం సర్కిల్ లక్ష్మీ పురం మెయిన్ రోడ్ మదర్ థెరిస్సా స్టాట్యూ సెంటర్ లాడ్జ్ సెంటర్ శ్రీనగర్ మెయిన్ రోడ్ మూడు వంతెనల అండర్ పాస్,కొత్తపేట శివాలయం జంక్షన్,గుంట గ్రౌండ్ సెంటర్ ఆర్.టి.సి బస్టాండ్ ప్రాంతం,బి.ఆర్ స్టేడియం సర్కిల్ హిమనీ సెంటర్,యమ్.టి.బి సెంటర్,ఉమెన్స్ కాలేజ్ సెంటర్,నాజ్ సెంటర్ రైల్వే స్టేషన్,కోర్ట్ రోడ్డు,ఎస్.బి.ఐ బ్యాంక్, నగరం పాలెం, జిల్లా పోలీస్ కార్యాలయం.ఈ విధంగా నగరంలోని అన్ని ప్రధాన కూడళ్ళ, ట్రాఫిక్ డైవర్షన్ ప్రదేశాలు, ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, ప్రధాన సిగ్నలింగ్ ప్రదేశాలు మొదలగు వాటివి పరిశీలించి, ఎక్కడెక్కడ ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయో! పరిశీలించి, ఆయా ప్రాంతాల్లో తీసుకోవలసిన ట్రాఫిక్ నియంత్రణ చర్యల గురించి, అదనపు ట్రాఫిక్ సిబ్బందిని నియమించవలసిన అవశ్యకత గురించి చర్చించారు.రోడ్లపై ఎక్కడైనా ఆక్రమణలు గమనిస్తే మున్సిపల్ వారి సహకారంతో వెంటనే తొలగించాలని, వ్యాపార సముదాయాల ముందర వాహనాలు రోడ్లపై నిలపకుండా వారికి కౌన్సెలింగ్ నిర్వహించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆర్.టి.సి బస్టాండ్ వద్ద ప్రైవేటు బస్సులు, ఆటోలు ఎక్కడపడితే అక్కడ ఆగకుండా నిర్ణీత పార్కింగ్ ప్రదేశాలను కేటాయించే విధంగా, అదే విధంగా బస్సులు, ట్రావెల్ బస్సులు నగరంలోని రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఆగకుండా వాటికి నిర్ణీత బస్టాప్ లను కేటాయించే విధంగా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించే వారిపై చట్ట ప్రకారం జరిమానా విధించాలని సూచించారు.నగరంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది సమయానికి తమ విధి నిర్వహణ ప్రదేశానికి చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమైతే వెంటనే స్పందించి ఆ సమస్య పరిష్కరించేందుకు కృషి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, పోలీస్ వారికి సహకరించాలని లేని యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎస్పీకి నగరంలోని ట్రాఫిక్ పరిస్థితుల గురించి నగర ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాస్, ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్, వెస్ట్ ట్రాఫిక్ సీఐ సింగయ్యలు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ట్రాఫిక్ డీఎస్పీ,ట్రాఫిక్ సీఐలు, ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్,ఎస్బి డీఎస్పీ శ్రీనివాసులు,ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్,కొత్తపేట సీఐ వీరయ్య, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు..

# శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ పనులు నిర్దేశిత కాల పరిమితులలోపు పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా, -కమిషనర్ మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 17 ( ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలోని శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిర్దేశిత కాల పరిమితుల లోపు పూర్తయ్యేలా నిర్మాణ కాంట్రాక్టర్ ఏజెన్సీ ని సమన్వయం చేసుకుంటూ ఆర్ అండ్ బి అధికారులు, గుంటూరు కార్పొరేషన్ అధికారులు అన్ని అవసరమైన చర్యలు తీసుకొని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ తమిమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ పనులకు సంబంధించి, ఏటుకూరు రోడ్డు లోని కంపోస్ట్ యాడ్ ని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ తో కలిసి జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ఓబి కోసం ఏర్పాటు చేస్తున్న పిల్లర్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం తదితర ఇతర నిర్మాణాలు ప్లానింగ్ లో నిర్దేశించిన సమయాని కల్లా చర్యలు తీసుకోవాలని నిర్మాణ ఏజెన్సీకి సూచించారు. వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా మే నెల చివరి నాటికి బ్రిడ్జికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ ప్రాంతంలో అడ్డుగా ఉన్న విద్యుత్ పోల్స్ ను పక్కకు తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. బ్రిడ్జి నిర్మాణ ఏజెన్సీ వాళ్ల పనులు సజావుగా కొనసాగించేలా ఆర్ అండ్ బి, కార్పొరేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ వారికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.



అదేవిధంగా ఏటుకూరు రోడ్ లోని కంపోస్ట్ యార్డు లో ఎంఆర్ఎఫ్, విండో, వర్మీ కంపోస్ట్ యూనిట్స్, వేస్ట్ రీసైక్లింగ్ పాయింట్స్, నిర్మాణంలోని గార్బేజి ట్రాన్స్పోర్ట్ స్టేషన్ లను పరిశీలించారు. వ్యర్థాల నుంచి ఎరువుల తయారీని మరింత పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. నగరంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలతో ఏటుకూరు పాయింట్ లో 50 టన్నుల విండ్రో, 35 టన్నుల వర్మీ కంపోస్ట్ తయారు చేస్తున్నామని, ఇది సామర్థం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వచ్చిన ఎరువును కిచెన్ గార్డెన్ నిర్వాహకులు జిఎంసికి చెందిన పార్కులు, డివైడర్లపై మొక్కలకు వినియోగిస్తున్నామని కమిషనర్ మయూర్ అశోక్ కలెక్టర్ కు వివరించారు. 10 టన్నుల సామర్థం కలిగిన మెటీరియల్ స్పెషిలిటీ కేంద్రం ( ఎంఆర్ఎఫ్ ) ద్వారా ప్లాస్టిక్ ని రీసైక్లింగ్ చేస్తున్నామని, గార్బేజ్ ట్రాన్స్పోర్ట్ నిర్మాణ పనులు త్వరలో పూర్తవుతాయని కలెక్టర్ కు కమిషనర్ వివరించారు. యుద్దాల నుంచి ఎరువుల తయారీ మరింత పెంచాలని, ప్రతిరోజు వచ్చే వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహిస్తే పర్యావరణను సమర్థవంతంగా పర్యావరణ రహితంగా వ్యర్థాల సమస్యలు పరిష్కరించవచ్చని సూచించారు. తడి పొడి చెత్త విధానం పక్కాగా అమలు చేసేలా కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్డిఓ కే.శ్రీనివాసరావు, కార్పొరేషన్ కు చెందిన ఎస్ ఈ వెంకటేశ్వరరావు, సీఎం ఓహెచ్ డాక్టర్ శాంతి కళ, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపి రెహమాన్, ఈ ఈ లు విష్ణు, వేణు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు, బ్రిడ్జి నిర్మాణ ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో చేర్పిద్దాం ...చదివిద్దాం

**తాడేపల్లి,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** ప్రభుత్వ బడుల్లో అర్హత,అనుభవం కలిగిన ఉపాధ్యాయులుంటారని,ఉచిత పుస్తకాలు,యూనిఫాం,ఆర్థిక చేయూత పాఠశాల భవనాలు,బెంచీలు,కంప్యూటర్ విద్య తదితర అన్ని సకల సౌకర్యాలు, వసతులతో ఉంటుందని పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ బడుల్లో చదివిద్దామని కెఎల్‌యూ ఏఐ డిఎస్ విభాగం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి.జోనితన్



తల్లిదండ్రులకు సూచించారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ -5 ప్రత్యేక శిబిరంలో భాగంగా మంగళగిరి మండలంలోని ఆత్మకూరులో మంగళవారం ప్రభుత్వ బడుల్లో చేర్పిద్దాం అనే అంశంపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.కనీస వసతుల్లేని ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఖర్చులు చేయడం కంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బాగుంటుందని విభాగాధిపతి డాక్టర్ ప్రభాకర్ సూచించారు.ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా వాలంటీర్లను స్టూడెంట్ ఆఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ తదితరులు అభినందించారు.

# బాలబాలికలతో బాలల పార్లమెంట్ గ్రూప్

**తాడేపల్లి,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో నూతనంగా 30మంది బాలబాలికలతో బాలల పార్లమెంట్ గ్రూప్ ఏర్పాటు చేశారు.గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టులో భాగంగా కోఆర్డినేటర్ సిస్టర్ విద్య ఆధ్వర్యంలో ఈ గ్రూప్ ఏర్పాటు చేయబడింది.ముఖ్యంగా బాలల రక్షణ,బాలల హక్కుల ప్రచారం కోసం బాలల



పార్లమెంట్ ఏర్పాటు,బలోపేతం,గ్రామాభివృద్ధి కోసం, సమాజం పట్ల ప్రభుత్వ పరిపాలన విధానంపై అవగాహన కల్పించి,ఆసక్తి గల 12మందితో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేశారు.తుళ్ళూరు మండల కమ్యూనిటి ఫెసిలిటేటర్ పి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ పిల్లలు బడిలో గానీ,బడి బయట గానీ ఎదుర్కొనే ప్రతి విషయాన్ని దాచిపెట్టకుండా ముందుగా తమ తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు.పిల్లలు మొబైల్ ఫోన్ ఎంత తక్కువగా ఉపయోగిస్తే అంత భద్రంగా ఉంటారని,సైబర్ క్రైమ్ ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఎవరైనా పొరపాటున సైబర్ క్రైమ్ బారిన పడితే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని సూచించారు.కార్యక్రమంలో 49మంది బాలబాలికలు,గ్రామ పెద్దలు,గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది అత్తోట పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఒక్కరికి అవసరం

**తాడేపల్లి,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** కెఎల్ యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ ఎక్స్‌టెన్షన్ యాక్టివిటిస్(సిఈఏ) మరియు సిఎస్ఐటి విభాగం సంయుక్తాధ్వర్యంలో మంగళవారం మంగళగిరి మండలం నవులూరు గ్రామంలో "బేసిక్ నాలెడ్జ్ ఆఫ్ కంప్యూటర్స్" అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో నవులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కంప్యూటర్ పరిజ్ఞానం ఆధునిక ప్రపంచంలో ఎంత ముఖ్యమో వారికి వివరించారు.ఈ సందర్భంగా సీఎస్ఐటి విభాగానికి చెందిన అధ్యాపకులు కంప్యూటర్ యొక్క ప్రాథమిక భాగాలు,హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్ మధ్య తేడాలు,ఆపరేటింగ్ సిస్టమ్ వినియోగం,ఎంఎస్ ఆఫీస్,ఇంటర్నెట్ ఉపయోగాలు వంటి అంశాలను సులభంగా అర్థమయ్యే



విధంగా వివరించారు.అలాగే డిజిటల్ లిటరసీ ప్రాముఖ్యతపై కూడా అవగాహన కల్పించారు.విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు.కార్యక్రమంలో చివరలో విద్యార్థులు కంప్యూటరల్ పరిజ్ఞానాన్ని అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత అవకాశాలను పొందవచ్చని,నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ప్రొఫెసర్ ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి ,సీఈఏ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు,సీఎస్ఐటి ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ ప్రవీణ్,ఇతర అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.24.00 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలకు అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న సంక్షేమ పాలనకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ నిదర్శనమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు.



మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.24.00 లక్షల విలువైన చెక్కులను నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో 34 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది కేవలం ఒక ఆర్థిక సహాయం మాత్రమే కాదని, ఇది పేదల పాలిట ఒక భరోసా అని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఒక్క సంవత్సరంలోనే రూ. 400 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించి వేలాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపారని ఆమె గుర్తుచేశారు. వైద్య చికిత్సలకు నిధులు లేక ఇబ్బందులు పడుతున్న వారికి, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన వారికి, నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 6.29 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు చేయించామని, నియోజకవర్గ ప్రజలకు సహాయం చేయటానికి తాము సిద్ధంగా ఉంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# మండల స్థాయి అధికారులు, సిబ్బంది విధిగా విధులు నిర్వర్తించాలి

చెరుకుపల్లి ,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : మండలంలోని అధికారులు, స్వర్ణ గ్రామ సిబ్బంది ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సమయపాలన విధిగా పాటించాలని ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. మంగళవారం చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండల స్థాయి అధికారులు, స్వర్ణ గ్రామ కార్యాలయాల సిబ్బందితో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా సమయానికి నమోదు కావాలని, హాజరు



నమోదులో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఆయా కార్యాలయాల పరిధిలో ప్రజలతో మమేకమవుతూ ప్రభుత్వం నుండి వారికి సకాలంలో సేవలను అందించాలని ఆమె సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రభుత్వ సేవల పనితీరుపై ప్రజలతో సమీక్ష నిర్వహిస్తుందని ఎక్కడైనా సేవలు లోపం ఏర్పడినా, నిర్లక్ష్యం వహించినా, నిబంధనలుచట్టాలను అతిక్రమించినా అటువంటి సిబ్బందిపై ప్రభుత్వపరంగా తగిన చర్యలు తప్పవని ఆమె తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అందించే ప్రతి పథకాన్ని ప్రజలకు అవగాహన కల్పించి వాటిని వారు సద్వినియోగం చేసుకునే విధంగా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్క శాఖపరమైన సిబ్బందిపై ఉందని ఆమె గుర్తు చేశారు. అదేవిధంగా రానున్న వేసవికాలం దృష్ట్యా మండలంలో మంచినీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. శిస్తు వసూళ్ల లక్ష్యాలను కూడా త్వరగా సాధించాలని తెలిపారు. సమావేశంలో డిడిఓ పద్మావతి ,మండల ప్రత్యేక అధికారిని మాధవి, తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, యువ పి ఆర్ డి శ్రీనివాసన్, ఎస్ఐ అనిల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, స్వర్ణ గ్రామ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నులి పురుగు నివారణ మందు పంపిణీ

**పెదనందిపాడు, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త)** అంతర్జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భం గా మంగళవారం పెదనందిపాడు మండలం లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్, కాలేజీ విద్యార్థిని, విద్యార్థులకు మరియు అంగన్వాడీ కేంద్రం



లోని పిల్లలు అందరిని కలుపుకొని (119 సంవత్సరాలలోపు పిల్లలు )6118 మంది కి గాను నులి పురుగుల నివారణకై టాబ్లెట్. ఆల్బెండజోలు, (400) నేడు 5340 మందికి మ్రింగ్నిచడం జరిగింది. 87.2 శాతం మంది పిల్లలకు నేడు మ్రింగిచడం జరిగింది అని మండల వైద్యాధికారి డాక్టర్ నందకుమార్ తెలిపారు.. మిగిలిన పిల్లలకు 24 వ తేదీన మ్రింగ్నిచబడు తున్నదన్నారు. ఈ కార్యక్రమాలలో మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ రమేష్ బాబు. తెలుగుదేశం పార్టీ నాయకులు రావి శివరామకృష్ణయ్య. ఆయా గ్రామాల సర్పంచులు. ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పనిచేయు సి హెచ్ ఓ ఎస్, అంగన్వాడీ కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ ఎస్ నందకుమార్ పేర్కొన్నారు.

# తెదేపానేత శివ మల్లికార్జునరావు మృతి పార్టీకి తీరనిలోటు

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** గుంటూరు రూరల్ మండలం, లాల్పురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, గుంటూరు



రూరల్ మండలం మాజీ ఎంపీపీ తోట లక్ష్మీకుమారి భర్త తోట శివ మల్లికార్జునరావు మృతి పార్టీకి తీరనిలోటని ప్రత్తిపాడు శాసనసభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. శివమల్లికార్జునరావు తన స్వగృహం నందు మంగళవారం గుండెపోటుతో మరణించారు. మల్లికార్జునరావు మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే రామాంజనేయులు స్వయంగా లాల్పూర్ గ్రామానికి వెళ్లి పార్థివ దేహానిపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ,ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలుగుదేశం పార్టీ శివ మల్లికార్జున రావు కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో వివా విద్యార్థుల సందడి



**గుంటూరు విద్య ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన.. విద్యార్థులకు చట్టసభల పనితీరుపై అవగాహన కల్పించేందు కుగాను ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాటు చేయబడ్డ కార్యక్రమంలో వివా విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజా సమస్యలపై చర్చలు ఏ విధంగా జరుగుతాయి చట్టాల రూపకల్పన ప్రక్రియ బడ్జెట్ రూపొందించే తీరు అంశాలపై విద్యార్థులు అనేక విషయాలను ఈ సందర్శనలో తెలుసుకున్నారు. సభ విరామ సమయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వివా విద్యార్థులు వద్దకు వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని, భావితర నాయకులుగా రూపాంతరం చెందాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

